పదేండ్లు జనరంజక పాలన అందించిన కేసీఆర్

- బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి రావాలి
- ఆ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఒంటెద్దు నరసింహారెడ్డి, నాయకులు

మఠంపల్లి, ఏప్రిల్ 12: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో పదేండ్లు జనరంజక పాలన అందించారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశాన్ని శనివారం మఠంపల్లిలో నిర్వహించగా, ఆయన పాల్గొని మాట్లాడారు. సుధీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణను అనేక రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 14న హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీలక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో జరిగే నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరు కానున్నారని, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు. అనంతరం రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి భూక్య అశోక్‌నాయక్, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన నాయకుడు బాలాజీనాయక్, మాజీ సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము అరుణ, పిండిప్రోలు రామచంద్రయ్య, రహీం, మామిడి శ్రీనివాస్, అయ్యప్ప, కోటనాయక్, పఠాన్ హఫీజ్‌ఖాన్, రాజీవ్, నాగునాయక్, బాబునాయక్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలి

- బీఆర్ఎస్ మోతె మండలాధ్యక్షుడు సైదులుయాదవ్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మోతె, ఏప్రిల్ 12: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడలో తిరిగి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ మోతె మండలాధ్యక్షుడు శీలం సైదులుయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని సర్వాయి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఏలూరి వెంకటేశ్వరరావు నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కోదాడ మాజీ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్యయాదవ్ నాయకత్వంలో మోతె మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు జానీపాషా, మండల నాయకులు గుగులోతు శంకర్‌నాయక్, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి, పలుసు మాల్సూర్‌గౌడ్, మిక్కిలినేని సతీశ్, మాజీ సర్పంచులు నరసింహారావు, గాంధీ, కోడి లింగయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదాడలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్

కోదాడ, ఏప్రిల్ 12: కోదాడలోని ఏఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.నయీమ్, సీనియర్ నాయకుడు పైడిమర్రి సత్యబాబు మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కోదాడ నుంచి 24న పాదయాత్రగా బయలుదేరి 27వ తేదీన సభా ప్రాంగణానికి చేరుకోనున్నట్లు చెప్పారు. అందుకు రూట్ మ్యాప్ కూడా సిద్ధమైందని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు మేదర లలితవెంకట్, చంద్రశేఖర్, చింతల నాగేశ్వరరావు, పిట్టల భాగ్యమ్మ, ఇమ్రాన్‌ఖాన్, అబూబకర్, సుందర్‌బాబు, చలిగంటి వెంకట్, మల్లయ్యగౌడ్, చీమ శ్రీనివాసరావు, శ్రీధర్, కృష్ణయ్య, జాని, షాకీర్, వంశీ, వీరబాబు, బాలకృష్ణ, ఉపేందర్, వెంకటనారాయణ, శ్రీకాంత్, రవి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 12: వరంగల్‌లో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ షేక్ అలీ కోరారు. ఈ మేరకు శనివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాడుగుల పరుశురాం, యరగాని గురుస్వామి, గువ్వల వీరయ్య, సురభి శివ పాల్గొన్నారు.

'15న బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, ఏప్రిల్ 12: తిరుమలగిరిలో ఈ నెల 15న నిర్వహించే నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు. నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని వెంకన్న, జాని, సాయి పాల్గొన్నారు.

'దివ్యాంగులకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్'

సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 12: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు విమర్శించారు. జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఆ సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, స్థానిక సంస్థల్లో 7 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చింత సతీశ్, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసీం, కార్ల విజయరావు, రావి స్నేహలతచౌదరి, ఎండీ.బాబా, చింత సాంబయ్య, మిద్దె సైదులు, తిప్పర్తి భిక్షం, నూకపంగు గురువయ్య, ముల్కలపల్లి సైదులు, ఇంద్రపెల్లి వెంకన్న పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి

- ఎస్పీ నరసింహ

రికవరీ చేసిన మొబైల్స్‌ను బాధితులకు అందజేసిన ఎస్పీ నరసింహ, పోలీస్ సిబ్బంది

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 12: పోలీస్ స్టేషన్‌కు సమస్యలతో వచ్చే వారి పట్ల గౌరవంగా వ్యవహరించాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ నరసింహ పోలీస్ అధికారులకు సూచించారు. సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ చేపట్టాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీకి గురైన 111 సెల్‌ఫోన్ల రికవరీ

సూర్యాపేట టౌన్: సెల్‌ఫోన్ రికవరీ మేళాను చేపట్టి జిల్లాలో గత కొన్ని రోజులుగా వివిధ రూపాల్లో పలువురు పోగొట్టుకున్న 111 సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రికవరీ చేసిన ఫోన్లను బాధితులకు అందజేసి మాట్లాడారు. ఎవరైనా మొబైల్ పొగొట్టుకుంటే https://www. ceir.gov.inలో వివరాలు నమోదు చేసుకొని మీ సేవ ద్వారా దరఖాస్తును సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రామిక వర్గ రాజ్యస్థాపనే సీపీఎం లక్ష్యం

- ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్న జాన్ వెస్లీ

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 12: దేశంలో శ్రామిక వర్గ రాజ్యస్థాపనే లక్ష్యంగా సీపీఎం పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సామాజిక న్యాయ పోరాటాలు బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11వ తేదీన జ్యోతిరావు పూలే జయంతి మొదలుకొని 14న అంబేద్కర్ జయంతి వరకు గ్రామీణ స్థాయిలో సామాజిక అధ్యయన యాత్రలు చేపడుతున్నామని తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మత, కుల ఘర్షణలు, మహిళలపై దాడులు పెరిగాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చాలని, కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా బీజేపీ పని చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా దానిపై పెదవి విప్పడం లేదన్నారు. గ్యాస్ ధరలు పెంచి దేశ ప్రజలపై పెను భారం మోపారని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో బీజేపీ ఎంపీల పాత్ర ఉందని వార్తలు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ, ఫార్మా, రామోజీ ఫిల్మ్‌సిటీ భూముల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, కొలిశెట్టి యాదగిరి రావు, నాగారపు పాండు, చెరుకు ఏకలక్ష్మి, కోట రమేశ్, పల్ల వెంకటరెడ్డి, దనియాకుల శ్రీకాంత్‌వర్మ, పులుసు సత్యం, వట్టెపు సైదులు, పోషణబోయిన హుస్సేన్, వజ్జే శ్రీను, యాదగిరి, చినపంగి నర్సయ్య, నెమ్మాది శ్రీరాములు పాల్గొన్నారు.

గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయుల అభినందన

గురుకులాల్లో సీట్లు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

తుంగతుర్తి, ఏప్రిల్ 12: గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షలో మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 15 మంది ప్రతిభ చూపి సీట్లు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరు వెంకట్రామ నరసమ్మ తెలిపారు. ఈ మేరకు శనివారం విద్యార్థులను పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివితే విజయం సాధించొచ్చని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, అనిల్‌కుమార్, మిట్టగడుపుల విక్రం, ఇండ్ల ఆంజనేయులు, మాలోతు కృష్ణ, శీలోజు రమాదేవి పాల్గొన్నారు.

మిట్స్ ఫార్మసీ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఆర్ఎం తాజుద్దీన్, కళాశాల యాజమాన్యం

చిలుకూరు, ఏప్రిల్ 12: మండల పరిధిలోని మిట్స్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ ఫర్ ఉమెన్‌లో శనివారం ఫార్మాస్యూటికల్ సంస్థ మెడ్‌ప్లస్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల నుంచి 38 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా మెడ్‌ప్లస్ సంస్థ హెచ్ఆర్ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఫార్మా రంగానికి డిమాండ్ ఉంటుందని, విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డితో పాటు వైస్ చైర్మన్ మధిర గౌతమ్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ భద్రంరాజు రాము, మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వర్ధమానుకోట కాంగ్రెస్‌లో వర్గపోరు

నాగారం, ఏప్రిల్ 12: మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు భగ్గుమంది. శనివారం గ్రామంలో చేపట్టిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమంలో కాంగ్రెస్‌లోని రెండు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ సవాళ్లు విసుకున్నారు. పోలీసులకు సమాచారం అందడంతో వారు గ్రామానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం పోలీసుల బందోబస్తు మధ్య నాయకులు కార్యక్రమం కొనసాగించారు.

లారీ ఢీకొని ధాన్యం ట్రాక్టర్ బోల్తా

నేరేడుచర్ల, ఏప్రిల్ 12: లారీ ఢీకొని ధాన్యం తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తాపడిన ఘటన మండలంలోని చిల్లేపల్లి చెక్‌పోస్టు వద్ద శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని దాచారం గ్రామానికి చెందిన రైతు పేరమల్ల సతీశ్ ట్రాక్టర్‌లో ధాన్యం పోసుకొని చిల్లేపల్లి వద్ద మిర్యాలగూడ-కోదాడ ప్రధాన రహదారిపైకి వస్తున్న సమయంలో మిర్యాలగూడ వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ తొట్టి బోల్తాపడి ధాన్యం మొత్తం రోడ్డుపై పడిపోవడంతో వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేయించారు.

'ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలి'

నేరేడుచర్ల, ఏప్రిల్ 12: ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి నేరేడుచర్లకు విచ్చేసిన ఆయనను స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఆర్యవైశ్యులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాశెట్టి అనంతరాములు, అశోక్, శ్రీనివాసరావు, బి.అంజయ్య, స్వామి, లక్ష్మీ నరసింహారావు, కొత్త లక్ష్మణ్, నటరాజ్, గోళ్ల సుధాకర్, చిత్తనూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, ఏప్రిల్ 12: మండలంలో 33 కేవీ గరిడేపల్లి ఫీడర్ కింద చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నేరేడుచర్ల ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తెలుగు రామయ్యగూడెం సబ్ స్టేషన్, ముకుందాపురం సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

మఠంపల్లి, ఏప్రిల్ 12: బీఆర్ఎస్ పార్టీ మఠంపల్లి మండల సోషల్ మీడియా వారియర్ నందిపాటి సోమయ్య మాతృమూర్తి శాంతమ్మ మృతిచెందగా.. పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె మట్టయ్య, మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పఠాన్ హఫీజ్‌ఖాన్, సాముల పుల్లారెడ్డి, చిన్నపంగు రాజీవ్, బత్తుల సైదయ్య, అంజయ్య తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

హుజూర్‌నగర్, ఏప్రిల్ 12: హుజూర్‌నగర్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన నురభి నాగరాజుకు రూ.45 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా కాంగ్రెస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ వార్డు ఇన్‌చార్జి కొలకపూడి యోహాన్, నాయకులు రామకృష్ణ, సైదులు, లక్ష్మాచారి, అశోక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ట్యాంకర్ దగ్ధం

అనంతగిరి, ఏప్రిల్ 12: షార్ట్ సర్క్యూట్‌తో ట్యాంకర్ దగ్ధమైన ఘటన మండలంలోని పాలవరంలో శనివారం చోటుచేసుకుంది. పాలవరం గ్రామంలో సీసీ రోడ్లు పోసేందుకు సిమెంట్ మిక్చర్ ట్యాంకర్ గ్రామంలోకి వస్తుండగా పాఠశాల సమీపంలోకి రాగానే వాహనంలోని వైర్లు షార్ట్ సర్క్యూట్ అవడంతో మంటలు చెలరేగాయి. గ్రామస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ట్యాంకర్ పూర్తిగా దగ్ధమైంది. ఎటువంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

వరి గడ్డి దగ్ధం

ఆత్మకూర్.ఎస్: మండల కేంద్రానికి చెందిన గొట్టి ముక్కల శ్రీనివాస్‌రెడ్డి ట్రాక్టర్ ద్వారా వరి గడ్డిని తరలిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి గడ్డి పూర్తిగా కాలిపోయింది. రూ.10 వేల నష్టం వాటిల్లిందని రైతు శ్రీనివాస్‌రెడ్డి వాపోయారు.

'ఎల్ఆర్ఎస్ నిబంధనలను సవరించాలి'

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 12: రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ నిబంధనలను సవరించాలని జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు బఫర్ జోన్‌కు 30 మీటర్ల నుంచి 200 మీటర్ల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఎన్నో ఏండ్ల క్రితం స్థలాలు కొనుగోలు చేసిన వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సమావేశంలో జలగం సత్యం గౌడ్, దేవత్ కిషన్, వెన్న శ్రీనివాస్‌రెడ్డి, పాల సైదులు, ఖమ్మంపాటి అంజయ్య, బానోతు జానీ, గిరిశం, అయితగోని మల్లయ్య, ఆకుల మారయ్య, పట్టేటి కిరణ్, సారగండ్ల కోటేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

తిరుమలగిరి, ఏప్రిల్ 12: తాటిపాముల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్ భూషణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మునగాల, ఏప్రిల్ 12: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మునగాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రూ.1 .56 కోట్లతో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని ముఖ్యులు ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకుంటే సామాన్య ప్రజలకు భరోసా ఇచ్చిన వాళ్లు అవుతారని, వైద్య సిబ్బంది కూడా సక్రమంగా పని చేస్తారని అన్నారు. ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు, ఆర్డీఓ సూర్యనారాయణ, సీఐ రామకృష్ణారెడ్డి, తాసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్ పాల్గొన్నారు.

'పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి'

నయానగర్‌లో బడిబాట నిర్వహిస్తున్న జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 12: పట్టణ పరిధిలోని నయానగర్, మాతానగర్‌లో కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, సౌకర్యాలపై వివరించారు. అనంతరం ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య

మహాసభలో మాట్లాడుతున్న కాంతయ్య

అనంతగిరి, ఏప్రిల్ 12: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య ఆరోపించారు. మండలంలోని శాంతినగర్‌లో శనివారం నిర్వహించిన ఆ సంఘం నాలుగో జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతి బడ్జెట్‌లో నిధులను తగ్గించి ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. ఉపాధి పనులు జరిగే ప్రదేశాల్లో ప్రజలకు సౌకర్యాలు అందడం లేదని అన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పనిముట్లు, మెడికల్ కిట్లు, టెంట్లు వంటి సౌకర్యాల సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉద్యమించాలని కోరారు. మహాసభలో రెమిడాల రాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ల ధనుంజయనాయుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, మండవ వెంకటేశ్వర్లు, మేకల శ్ర